


Truth of News

# సూర్య వాస్తవం

RNI NO : APTEL/25/A0239

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 186 | శుక్రవారం 26 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# కర్నాటకలో ఘోరం



- ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు - కంటైనర్ లారీ ఢీ
- బస్సులో చెలరేగిన మంటలు.. 9 మంది సజీవదహనం
- పలువురికి గాయాలు.. ఆస్పత్రికి తరలింపు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- ప్రధాని మోడీ, సీఎం సిద్ధరామయ్య దిగ్భ్రాంతి

**చిత్రదుర్గ - సూర్య వాస్తవం, డిసెంబర్ 25:**

కర్నాటక రాష్ట్రం చిత్రదుర్గ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బెంగళూరు నుంచి గోకర్ణ వెళ్తున్న ప్రయివేట్ ట్రావెల్ బస్సును ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు డీజిల్ ట్యాంక్ పేలి మంటలు చెలరేగడంతో 9 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. పలువురికి గాయా లయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్రదుర్గం జిల్లా జవరగుండనహళ్లి శివారులోని సిరా-హిరియూరు మధ్య జాతీయ రహదారిపై బెంగళూరు నుంచి గోకర్ణ వెళ్తున్న ప్రయివేట్ బస్సును గురువారం తెల్లవారుజామున లారీ ఢీకొట్టింది.

దీంతో కంటైనర్ లారీ, బస్సు రెండూ మంటల్లో చిక్కుకున్నాయి. బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదం సమయంలో బస్సులో 32 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ఘటనపై తూర్పు జోన్ ఐజీపీ రవికాంత్ గౌడ మీడియాతో మాట్లాడారు. బెంగళూరు నుంచి గోకర్ణ వెళ్తున్న ప్రయివేట్ స్లీపర్ బస్సును కంటైనర్ లారీ ఢీకొట్టడంతో బస్సులో డీజిల్ ట్యాంక్ లీకై మంటలు చెలరేగి ఉండవచ్చని అన్నారు. దీంతో బస్సులోని పలువురు ప్రయాణికులు బయటకు దూకడంతో ప్రాణాలతో బయటపడ్డారని తెలిపారు. లోపల ఉన్న ఎనిమిది మంది ప్రయాణికులు, లారీ డ్రైవర్ సహా మొత్తం తొమ్మిది మంది మంటల్లో చిక్కుకుని మృతి చెంది ఉండవచ్చని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని అన్నారు. ఈ ప్రమాదానికి కంటైనర్ డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని తెలిపారు.

- మిగతా 2లో..



## ఏపీ హైకోర్టులో టీటీడీకి భారీ ఊరట

- స్వర హోటల్‌కు భూ కేటాయింపుపై హైకోర్టులో పిల్
- స్వర హెూటల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వడం చట్ట విరుద్ధమన్న పిటిషనర్
- భూమార్పిడి ఒప్పందాన్ని రద్దు చేయలేమన్న ఉన్నత న్యాయస్థానం
- పిల్‌ను కొట్టేసిన హైకోర్టు

2లో

## ఏపీ వ్యవసాయానికి చేయూతనివ్వండి

- కేంద్రానికి సీఎం చంద్రబాబు విజ్ఞప్తి
- కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సీఎం భేటీ
- విభజన హామీ మేరకు కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని వినతి
- కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డు ఏర్పాటుకు సహకరించాలన్న సీఎం
- సూక్ష్మ సేద్యం విస్తరణకు రూ.695 కోట్లు కేటాయించాలని డిమాండ్
- ఏపీని సహజ సాగుకు జాతీయ వనరుల రాష్ట్రంగా ప్రకటించాలని విజ్ఞప్తి



**న్యూఢిల్లీ- సూర్య వాస్తవం, డిసెంబర్ 25:**

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అమరావతి పర్యటనలో భాగంగా తనను కలిసిన కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ఆయన పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని తక్షణమే ఏర్పాటు

- మిగతా 2లో..



## పరణ్ స్థల్‌ను ప్రారంభించిన ప్రధాని

- రూ.230 కోట్ల ప్రజాధనంతో నిర్మాణం

**లక్నో - సూర్య వాస్తవం, డిసెంబర్ 25:**

దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా లక్నోలో 'రాష్ట్ర ప్రేరణ స్థల్' పేరిట నిర్మించిన జాతీయ స్మారక కేంద్రాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆద్యతనాథ్ తదితరులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు. 65 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో రూ.230 కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించి అభివృద్ధి చేసిన ఈ స్మారక కేంద్రంలో మాజీ ప్రధాని వాజ్ పేయితో పాటు సంఘ్ పరివార్ నేతలు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ,

- మిగతా 2లో..



## 10 నుంచి 18 వరకూ సంక్రాంతి సెలవులు

2లో

## వాజ్‌పేయి హయాంలోనే పీపీపీ

- అందులో భాగమే జాతీయ రహదారులు
- అమరావతిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన చంద్రబాబునాయుడు
- జైభారత్, జై తెలుగుతల్లి అంటూ ప్రసంగం ప్రారంభించిన ముఖ్యమంత్రి
- వాజ్‌పేయి, ఎన్టీఆర్ మధ్య మంచి అనుబంధం ఉందన్న చంద్రబాబునాయుడు



**అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 25:**

పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ (పిపిపి) విధానమంటే ప్రైవేట్ కాదని, ప్రభుత్వ ఆస్తిని ప్రైవేట్ వ్యక్తులు నిర్వహించి ప్రభుత్వానికి అప్పగిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహం, స్మృతి వనాన్ని కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో కలిసి అమరావతిలో గురువారం చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ దేశంలో పిపిపి విధానం ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఆచరణలో చూపిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. అందులో భాగంగానే జాతీయ రహదారులు, ఎయిర్‌పోర్టులను పిపిపి విధానంలో తీసుకొచ్చారని చెప్పారు. పిపిపి విధానం గురించి తెలియని వారు ప్రైవేట్ పరమంటూ మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వైద్య కళాశాలలను పిపిపి విధానంలో నిర్మించేందుకు ప్రయత్నిస్తుంటే కొందరు మోకాలడ్డుతున్నారని

- మిగతా 2లో..



## క్రిస్మస్ వేడుకల్లో జగన్ కుటుంబం

- సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ సీఎం
- తల్లి విజయమ్మ, భార్య భారతితో కలిసి హాజరు

**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 25:**

చర్చి బయట వేచి ఉన్న అభిమానులకు అభివాదం, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ చీఫ్ క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి పులివెందులలో సందడి చేశారు. గురువారం ఉదయం స్థానిక సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# కర్నాటకలో ఘోరం

(మొదటిపేజీ తరువాయి)

**24 మంది సురక్షితం**

" బస్సు ప్రమాదంలో గాయపడిన వారిలో 12 మంది హిరయూర్ ఆస్పత్రిలో, 9 మంది సిరా ఆస్పత్రిలో, ముగ్గురు తుమకూరు ప్రభుత్వ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా కాలిన వ్యక్తిని బెంగళూరులోని విక్టోరియా ఆస్పత్రికి తరలించారు.

**మరో బస్సుకు తప్పిన ప్రమాదం**

బస్సు ప్రమాదం జరిగిన సమయంలో టి. దాసరహల్లి నుంచి దండేలికి వెళ్తున్న ఒక పాఠశాల బస్సు కాలిపోయిన బస్సును ఢకొెెంది. అయితే ఆ బస్సులో ఉన్న 48 మంది విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.

**ప్రధాని మోడీ , సీఎం సిద్ధరామయ్య దిగ్భ్రాంతి**

బస్సు ప్రమాదంలో సజీవ దహనమైన వారికి ప్రధాని మోడీ సంతాపం వ్యక్తం చేశారు. మృతులకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా ఈ ప్రమాదంపై సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు సమగ్ర విచారణ జరపాలని సీఎం ఉన్నతాధికారులను ఆదేశించారు.

# ఏపీ వ్యవసాయానికి చేయూతనివ్వండి

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని చంద్రబాబు బలంగా కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చంద్రబాబు వివరించారు. పంచ సూత్రాల ప్రణాళికతో వ్యవసాయంలో 10.70 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. నీటి భద్రత, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి అంశాలపై దృష్టి సారించినట్లు చెప్పారు.

**ముఖ్యమంత్రి చేసిన ప్రధాన విజ్ఞప్తులు**

రాష్ట్ర వ్యవసాయ రంగం బలోపేతానికి సీఎం చంద్రబాబు పలు కీలక ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందుంచారు. పీఎం కృషి సిచాయి యోజన కింద సూక్ష్మ సాగునీటి విస్తరణకు అదనంగా రూ.695 కోట్లు కేటాయించాలని కోరారు. రూ.200 కోట్ల అంచనాతో కొబ్బరి పార్క్, అత్యాధునిక ఆక్వా ల్యాబ్, రాష్ట్రంలో మామిడి రైతుల కోసం ప్రత్యేకంగా మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

వీటితో పాటు ఏపీని సహజ సాగుకు 'జాతీయ వనరుల రాష్ట్రం'గా ప్రకటించాలని, రాబోయే ఐదేళ్లలో 20,000 అదనపు సహజ సాగు క్లస్టర్లను మంజూరు చేయాలని కోరారు. పులికాట్ సరస్సు అభివృద్ధికి నిధులు, ఆహార శుద్ధి ఇంక్యుబేషన్ సెంటర్లు, పొగాకు సేకరణకు ఆర్థిక సాయం వంటి అనేక అంశాలను వినతిపత్రంలో పొందుపరిచారు.

# 10 నుంచి 18 వరకూ సంక్రాంతి సెలవులు

**అమరావతి– సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** జనవరి 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకూ సంక్రాంతి సెలవులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖరారు చేసినట్లు సంబంధిత అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, విద్యాసంస్థలకు తొమ్మిది రోజులపాటు పండగ సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. జనవరి 19 నుంచి తిరిగి పాఠశాలలు ప్రారంభమవుతాయని తెలిపారు.

# ఏపీ హైకోర్టులో టీటీడీకి భారీ ఊరట

**- స్వర హోటల్‌కు భూ కేటాయింపుపై హైకోర్టులో పిల్**
**- స్వర హెూటల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వడం చట్ట విరుద్ధమన్న పిటిషనర్**
**- భూమార్పిడి ఒప్పందాన్ని రద్దు చేయలేమన్న ఉన్నత న్యాయస్థానం**
**- పిల్‌ను కొట్టేసిన హైకోర్టు**

**అమరావతి – సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** తిరుపతి మండలం పేరూరు గ్రామ పరిధిలో టీటీడీకి చెందిన భూమిని పరస్పర భూమార్పిడి విధానంలో పర్యాటక శాఖకు కేటాయించి, అనంతరం దానిని ఒబెరాయ్ గ్రూప్‌కు చెందిన 'స్వర' హెూటల్ నిర్మాణానికి ఇచ్చిన వ్యవహారంలో హైకోర్టు జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. ఈ మేరకు దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని (పిల్) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ద్విసభ్య ధర్మాసనం కొట్టివేసింది. టీటీడీ – పర్యాటక శాఖ మధ్య జరిగిన భూమార్పిడిని రద్దు చేయాలని, స్వర హెూటల్స్‌కు భూమి కేటాయింపుపై జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ తిరు క్షేత్రాల రక్షణ సమితి అధ్యక్షుడు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది కేఎస్ మూర్తి వాదనలు వినిపిస్తూ టీటీడీ నుంచి పర్యాటక శాఖ తీసుకున్న భూమిలో స్వర్ణ హెూటల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. టీటీడీ, రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, భక్తుల కోసం చేపట్టాల్సిన ప్రాజెక్ట్‌ను టీటీడీ వేరే ప్రాంతానికి మార్చిందన్న కారణంతో మాత్రమే భూమార్పిడి ఒప్పందాన్ని రద్దు చేయలేమని స్పష్టం చేస్తూ పిల్‌ను తోసిపుచ్చింది. దీంతో టీటీడీకి హైకోర్టులో భారీ ఊరట లభించినట్లయింది.

# వాజ్‌పేయి హయాంలోనే పీపీపీ

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. ఈ విధానంలో నిర్మిస్తామంటే కొందరు జైల్లో పెడతామని బెదిరిస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై పరోక్షంగా విమర్శలు చేశారు. వాజ్‌పేయి లాంటి నాయకులతో రాజకీయం చేసి ఇప్పుడు చిల్లర వ్యక్తులతో రాజకీయం చేయటం సిగ్గు అనిపిస్తోందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఈ అభివృద్ధి యాత్ర ఆగదన్నారు. కేంద్రప్రభుత్వం కూడా పిపిపి విధానంపై సుముఖంగా ఉందన్నారు. దేశంలో కాంగ్రెస్ వ్యతిరేక భావజాలానికి బీజం వేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు. నేషనల్ ఫ్రంట్ ద్వారా కాంగ్రెసేతర పార్టీలను ఎన్‌టి రామారావు ఏకం చేశారని తెలిపారు. వాజ్‌పేయి, ఎన్టీఆర్ మధ్య సుదీర్ఘ అనుబంధం ఉందని చెప్పారు. త్వరలోనే ఎన్టీఆర్ స్మృతి వనం పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. నాడు వాజ్‌పేయి, నేడు నరేంద్రమోడీల వద్ద విశిష్ట లక్షణాలు ఉన్నాయని చెప్పారు. మోడీ అధికారంలోకి వచ్చాక 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి వచ్చిందని, 2047 నాటికి మొదటి స్థానంలోకి వస్తుందని అన్నారు. దేశంలో ఏపిని అగ్రభాగాన నిలబెట్టే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. రాజధాని నిర్మాణ పనుల్లో వేగం పెంచామని, ఇంకా గేరు మార్చి వేగం పెంచుతామన్నారు.

అనంతరం వాజ్‌పేయి చిత్రంతో కూడిన పోస్టల్ స్టాంప్‌ను శివరాజ్‌సింగ్‌తో కలిసి చంద్రబాబు ఆవిష్కరించారు.

**అమెరికా ఆంక్షలను పట్టించుకోని వాజ్‌పేయి : శివరాజ్‌సింగ్**

అటల్ బిహారీ వాజ్‌పేయి అమెరికా ఆంక్షలు విధించినా పట్టించుకోలేదని పోఖ్రాన్ అణ్వాయుధ పరీక్షలు చేశారని కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖలమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. వాజ్‌పేయి ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని చెప్పారు. మోడీ, చంద్రబాబు ఇద్దరు కలిసి వికసిత్ భారత్‌కు మార్గదర్శకత్వం వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్రమంత్రులు కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణ, ఎంపి సిఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ కార్యక్రమంలా ప్రభుత్వం కార్యక్రమం**

రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆద్యంతం బిజెపి ఆధ్వర్యాన నడిచినట్లు సాగింది. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులతో పాటు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, నాయకులు పాతూరి నాగభూషణం తదితరులు వేదికపై ఆశీనులయ్యారు. ఈ నెల 11వ తేదీ నుంచి బిజెపి ఆధ్వర్యాన అటల్ మోడీ సుపరిపాలన యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ యాత్రకు సంబంధించిన చిత్రాలను కూడా ప్రదర్శించారు.

**కార్యక్రమానికి పవన్ కల్యాణ్ గైర్హాజరు**

మాజీ ప్రధాన మంత్రి వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దూరంగా ఉండటం కూటమిలో చర్చనీయాంశంగా మారింది. కూటమిలో పవన్ కల్యాణ్ భాగస్వామిగా ఉన్నారు. వాజ్‌పేయి గురించి అనేక సందర్భాల్లో గొప్పగా చెప్పే పవన్ ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. బుధవారమే ఇప్పటంలో కూడా పవన్ పర్యటించారు. ఈ రోజు విగ్రహావిష్కరణ కార్యక్రమం గురించి తెలిసినా ఆయన హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. కొన్ని కారణాల వల్ల పవన్ కల్యాణ్ హాజరు కాలేకపోయారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారే తప్ప నిర్దిష్ట కారణం చెప్పలేదు. ప్రతి నాయకుడూ వాజ్‌పేయి నుంచి ప్రేరణ పొందాలని పవన్ ట్విట్టర్‌లో నివాళులర్పించడం గమనార్హం.

# ప్రతిపక్షం అంటే ఏమిటి..?

**- అభివృద్ధిని అడ్డుకునే ప్రతినాయకుడిగా జగన్ వ్యవహరిస్తున్నారన్న మంత్రి నారా లోకేశ్**
**- ప్రతిపక్షం తీరును ఎండగడుతూ షార్ట్ వీడియోను పోస్టు చేసిన లోకేశ్**
**- పీపీపీ విధానంపై వైసీపీ చేస్తున్న విమర్శలను ఖండించిన లోకేశ్**



**అమరావతి – సూర్య వాస్తవం, డిసెంబర్ 25:**

ప్రతిపక్షం ప్రజాపక్షం వహించకుండా అభివృద్ధిని అడ్డుకునే ప్రతినాయకుడి పాత్ర పోషిస్తోందని ఏపీ మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. పీపీపీ విధానంలో వైద్య విద్యపై వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ లోకేశ్ ఓ వీడియోను తన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పీపీపీ విధానంలో పేద వైద్య విద్యార్థులకు మెడికల్ సీట్లు, సూపర్ స్పెషాలిటీ వైద్య విద్య, పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని లోకేశ్ అన్నారు. ప్రజలకు మేలు చేసే పీపీపీ విధానంపై జగన్ ఉద్దేశపూర్వకంగా విషం చిమ్ముతున్నారని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వ విధానంతో మెడికల్ కళాశాలలను పూర్తి చేయాలంటే 20 నుంచి 25 సంవత్సరాలు పడుతుందని, అదే పీపీపీ విధానంలో అయితే రెండు మూడు సంవత్సరాల్లోనే మెడికల్ కళాశాలలు అందుబాటులోకి వస్తాయని, పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి రావడంతో పాటు పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుతాయని ఆయన వివరించారు. ప్రతిపక్షం అంటే ఏమిటి? ప్రతిపక్షం ఎలా ఉండాలి? ఎలా వ్యవహరించాలి? అనే దానిపై విమర్శనాత్మకంగా లోకేశ్ పోస్ట్ చేసిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. విద్రోహ శక్తులు ఎన్ని కుట్రలు చేసినా నవ్యాంధ్ర స్వర్ణాంధ్ర వైపు నడవడం ఆగదని ఆయన పేర్కొన్నారు.

# వాజ్‌పేయి హయాంలోనే పీపీపీ

(మొదటిపేజీ తరువాయి)

పండిట్ దీన్‌దయాల్‌కు భారీ విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఒక్కొక్కటి 65 అడుగుల ఎత్తుతో కాంస్యంతో నిర్మించారు. అలాగే దాదాపు 98 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో బిజెపి ఎన్నికల చిహ్నమైన 'కమలం' పువ్వు నమూనాను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370 రద్దు చేయడాన్ని గర్వకారణంగా చెప్పారు. స్వాతంత్ర్యం లభించిన తర్వాత, ప్రతి ఒక్క సానుకూల విజయాన్ని ఒకే కుటుంబానికి ఆపాదించే వైఖరి ఎలా అభివృద్ధి చెందిందో మనం ఎన్నడూ మరిచిపోరాదని కాంగ్రెస్‌ను ఉద్దేశించి ఆయన ఆరోపణలు గుప్పించారు.

# క్రిస్మస్ వేడుకల్లో జగన్ కుటుంబం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన పాల్గొన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా జగన్ తన తల్లి వైఎస్ విజయమ్మ, భార్య వైఎస్ భారతి రెడ్డితో కలిసి చర్చికి చేరుకున్నారు. వారితో పాటు మరికొందరు కుటుంబ సభ్యులు కూడా ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం జగన్ చర్చి వెలుపల వేచి ఉన్న అభిమానులు, స్థానికులకు అభివాదం చేస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. జగన్ పర్యటన సందర్భంగా పులివెందులకు వైసీపీ కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చర్చి పరిసరాల్లో పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం



# సీఎం చంద్రబాబు నివాసానికి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్

**- ముఖ్యమంత్రితో కలిసి అల్పాహార విందులో పాల్గొన్న చౌహాన్**
**- అమరావతిలో వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్న నేతలు**
**- నేటితో ముగియనున్న బీజేపీ అటల్ మోదీ సుపరిపాలన యాత్ర**
**- వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా 12 అడుగుల విగ్రహం ఏర్పాటు**




**అమరావతి – సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** సీఎం చంద్రబాబు నివాసానికి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు ఉదయం చేరుకున్నారు. ముఖ్యమంత్రి ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు కలిసి అల్పాహార విందులో పాల్గొన్నారు. కాసేపట్లో ఇద్దరూ కలిసి రాజధాని అమరావతికి బయలుదేరనున్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని పురస్కరించుకుని అమరావతిలోని వెంకటపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆవిష్కరించనున్నారు. వాజ్‌పేయి పేరుతో ఏర్పాటు చేస్తున్న 'స్మృతి వనం'ను కూడా వారు ప్రారంభించనున్నారు. ఈ స్మృతి వనం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే భూమిని కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమం, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నేతృత్వంలో జరిగిన 'అటల్ మోదీ సుపరిపాలన యాత్ర' ముగింపు సభగా జరగనుంది. ఈ నెల 11న ధర్మవరంలో ప్రారంభమైన ఈ యాత్ర రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో కొనసాగింది. నేడు అమరావతిలో జరిగే ముగింపు సభలో సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పీవీఎన్ మాధవ్ ప్రసంగించనున్నారు.

# రంగా నాడుకు సిద్ధం..




**విశాఖపట్టణం- సూర్య వాస్తవం**

సుమారు నాలుగు దశాబ్దాల క్రితం కాపు సమాజంలో రాజకీయ చైతన్యానికి నాంది పలికిన ఒక చారిత్రక ఘట్టం జరిగింది. కాపునాడు పేరుతో తొలి భారీ సభను వంగవీటి మోహన రంగారావు నిర్వహించారు. ఆ సమయంలో ఆయన విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నారు. కాపు సామాజిక వర్గానికి రాజకీయంగా గుర్తింపు, గౌరవం కావాలన్న ఆకాంక్షకు ఆ సభ ప్రతీకగా నిలిచింది. ఆ ఒక్క సభతోనే రంగా పేరు రాష్ట్ర రాజకీయాల్లో మార్మోగింది. విజయవాడ పరిధిలోనే పరిమితమయ్యే నేతగా కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక కేంద్రంగా ఆయన ఎదిగారు.రంగా రాజకీయ ప్రస్థానం సామాజిక ఉద్యమాలతో ముడిపడి సాగింది. పేదలు, బడుగు వర్గాల కోసం ఆయన చేసిన పోరాటాలు ప్రజల్లో ఆయనకు ప్రత్యేక స్థానం తెచ్చిపెట్టాయి. అయితే 1988 డిసెంబర్ 26న విజయవాడలోనే ఆయన హత్యకు గురికావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనంగా మారింది. ఆ తర్వాత కూడా కాపునాడు వేదికపై అనేక మంది నాయకులు ముందుకు వచ్చి, సమాజంలో చైతన్యం కొనసాగించే ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో విశాఖపట్నం వేదికగా 'రంగా నాడు' పేరిట ఒక భారీ సభ నిర్వ హించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. రంగా వర్ధంతి సందర్భంగా జరిగే ఈ కార్యక్రమాన్ని ఆయన అభిమానులు, అనుచరులు కలిసి నిర్వహిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రముఖులను ఆహ్వానిస్తూ, విశాఖ బీచ్ వద్ద లక్ష మందికిపైగా ప్రజలతో సభ నిర్వహించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఈ ప్రకటనతోనే విశాఖ జిల్లా తో పాటు కోస్తా ప్రాంతం అంతటా ఆసక్తి నెలకొంది.ఈ సభలో ఏ అంశాలు ప్రస్తావిస్తారు, ఎలాంటి తీర్మానాలు తీసుకుంటారు అన్నదానిపై ఇప్పటికే చర్చలు మొదలయ్యాయి. రంగా తన జీవితమంతా సామాజిక న్యాయం కోసం అంకితం చేశారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని అభిమానులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం జూలై 4న ఆయన జయంతి రోజున, అలాగే డిసెంబర్ 26న వర్ధంతి రోజున విగ్రహావిష్కరణలు, నివాళి కార్యక్రమాలు నిర్వహించడం సంప్రదాయంగా మారింది. కానీ ఈసారి విశాఖలో లక్షలాది మందితో సభ నిర్వహించాలనే ఆలోచన రాజకీయంగా, సామాజికంగా కూడా ఉత్కంఠను పెంచుతోంది.సాగర ఘోషలా సాగే ఈ రంగా నాడు సభ ఎటువంటి రాజకీయ ప్రకంపనలకు దారితీస్తుందా అన్న ప్రశ్న కూడా వినిపిస్తోంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లో కాపులు అతి పెద్ద సామాజిక వర్గంగా ఉన్నారు. రాజ్యాధికారం తమకు దక్కాలన్న కోరిక దశాబ్దాలుగా నెరవేరకపోవడం వల్ల కొంత అసంతృప్తి ఉంది. అదే సమయంలో రంగా వంటి నేతల ఆశయాలను యువతకు చేరవేయాలన్న బాధ్యత కూడా ఉందనే భావన కనిపిస్తోంది. మరి విశాఖ వేదికగా జరిగే ఈ సభ ఎలాంటి సందేశాన్ని ఇస్తుందో, ఏ దిశగా చర్చను మళ్లిస్తుందో అన్నది చూడాల్సిందే. అయితే ప్రస్తుతం మాత్రం రంగా నాడుపై అందరి చూపూ కేంద్రీకృతమై ఉందన్నది వాస్తవం.

# పాతపట్నం వైసీపీలో రగడ..రగడ

**శ్రీకాకుళం – సూర్య వాస్తవం**



ఉత్తరాంధ్రాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొన్ని నియోజకవర్గాలు కంచుకోటలుగా పేరున్నాయి. కానీ 2024 ఎన్నికలు ఆ అంచనాలను పూర్తిగా తలకిందులు చేశాయి. మొత్తం 34 అసెంబ్లీ స్థానాలు ఉన్న ఉత్తరాంధ్రలో వైసీపీకి కేవలం రెండు సీట్లు మాత్రమే దక్కాయి. అవి కూడా ఏజెన్సీ ప్రాంతాలకు పరిమితమయ్యాయి. దీంతో మైదాన ప్రాంతాల్లో, ముఖ్యంగా కీలక జిల్లాల్లో ఆ పార్టీ ఉనికి దాదాపుగా కనుమరుగైంది. ఈ పరిస్థితుల్లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం నియోజకవర్గం పరిస్థితి ఇప్పుడు ప్రత్యేక చర్చకు వచ్చింది.పాతపట్నం వైసీపీకి ఒకప్పుడు బలమైన సీటుగా ఉండేది. 2014, 2019 ఎన్నికల్లో అక్కడ వరుసగా పార్టీ విజయం సాధించింది. 2024లో ఓటమి ఎదురైనా ఓట్ల శాతం మాత్రం గణనీయంగా వచ్చింది. దానికి ప్రధాన కారణంగా దివంగత మాజీ ఎంపీ పాలవలస రాజశేఖరం కుటుంబానికి ఉన్న బలమైన పట్టు అని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అయితే ఎన్నికల తర్వాత ఈ నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి ఎలా ఉంది అన్నది ఆసక్తికరంగా మారింది.వైసీపీలో అంతర్గత వర్గపోరు పాతపట్నంలో పెద్ద సమస్యగా మారిందన్న ఆరోపణలు ఉన్నాయి. మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్ని వర్గాలను కలుపుకుని వెళ్లలేకపోయారని, 2019 నుంచి 2024 మధ్య కాలంలో పలుమార్లు ఈ విషయాన్ని పార్టీ అధినాయకత్వానికి తెలియజేశారని అంటున్నారు. అయినా సమస్య పరిష్కారం కాలేదని, చివరకు అదే ఎన్నికల ఫలితంపై ప్రభావం చూపిందని విశ్లేషిస్తున్నారు. హీరమండలం నుంచి ఆమె కుమారుడు జెడ్పీటీసీగా పోటీ చేసినప్పుడు కూడా వర్గపోరే ఓటమికి కారణమైందన్న అభిప్రాయం ఉంది. ఈ పరిణామాలతో నియోజకవర్గ రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి.అదే సమయంలో 2024లో తెలుగుదేశం పార్టీ అక్కడ భారీ విజయం సాధించింది. దాదాపు పదిహేనేళ్ల తర్వాత వచ్చిన ఈ గెలుపు ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. కూటమి పార్టీలన్నీ ఐక్యంగా పనిచేయడం, కొత్త అభ్యర్థిగా స్థానికంగా ప్రభావం ఉన్న మామిడి గోవిందరావు ను ముందుకు తీసుకురావడం కలిసి వచ్చాయి. గతంలో టీడీపీకి కీలకంగా ఉన్న కలమట కుటుంబాన్ని పక్కన పెట్టినా ఫలితం మాత్రం అనుకూలంగా మారింది. ప్రస్తుతం గోవిందరావు ఎమ్మెల్యేగా తన పట్టును బలపరుచుకుంటూ ప్రజల్లో చురుగ్గా తిరుగుతున్నారు. ఇక ఆయన ప్రారంభించిన ఆపరేషన్ ఆకర్ష్ రాజకీయంగా వైసీపీకి పెద్ద దెబ్బగా మారింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సమయంలో పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజాప్రతినిధులు టీడీపీలో చేరడం సంచలనం సృష్టించింది. మరోవైపు జనసేన పార్టీ కూడా ఈ సీటుపై ఆశలు వదులుకోవడం లేదు. వచ్చే ఎన్నికల్లో పాతపట్నాన్ని కోరాలని చూస్తూ ఒక మహిళా నాయకురాలు గట్టిగా కదులుతున్నారు. ఆమె భర్తకు నామినేటెడ్ పదవి రావడంతో, ఆయన ప్రభావంతో కొంతమంది వైసీపీ నేతలు జనసేన వైపు మొగ్గు చూపుతున్నారని ప్రచారం సాగుతోంది. ఈ రెండు వైపుల నుంచి ఎదురవుతున్న ఒత్తిడితో వైసీపీ ఎలా నిలబడుతుందన్నది ప్రశ్నగా మారింది. ఈ నేపథ్యంలో పార్టీ అధినాయకత్వం రెడ్డి శాంతిని పిలిపించి నియోజకవర్గాన్ని బలోపేతం చేయాలని సూచించినట్టు సమాచారం. పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తున్న హైకమాండ్ రానున్న ఎన్నికల నాటికి ఏ నిర్ణయం తీసుకుంటుందో అన్నది ఆసక్తిగా మారింది. మొత్తానికి పాతపట్నం రాజకీయాలు ఇప్పుడు కొత్త మలుపు తిరుగుతున్నాయనే మాట వినిపిస్తోంది.

# పవన్ మార్క్ పాలిట్రిక్స్...

**కాకినాడ – సూర్య వాస్తవం**



జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల మళ్లీ రాజకీయంగా పెద్ద శబ్దమే చేస్తున్నారు. గోదావరి జిల్లాల ప్రాంతంలో నిర్వహించిన సభలో ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిడదవోలు నియోజకవర్గంలో జరిగిన ఈ సమా వేశంలో ఆయన మాట్లాడిన మాటలు ఏపీ రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా చర్చకు దారితీశాయి. ప్రత్యర్థులపై తీవ్రమైన పదజాలంతో మాట్లాడిన పవన్, తన ఆవేశాన్ని వేదిక మీదే స్పష్టంగా చూపించారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో, అధికారుల సమక్షంలోనూ ఆయన ఘాటైన భాషను ఉపయోగించడం చాలామందిని ఆశ్చర్యానికి గురిచేసింది.అక్కడితో ఆగకుండా మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో మరోసారి ఆయన అదే తీరులో స్పందించారు. వైసీపీకి భవిష్యత్తులో అధికారం దక్కకుండా చేస్తామని, ఆ పార్టీని రాజకీయ పార్టీగా కూడా గుర్తించబోమని ప్రకటించారు. తప్పులు చేసిన వారిపై చర్యలు తప్పవని, చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు ప్రజల్లోకి వెళ్లిన విధానం వేరుగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఎందుకంటే పవన్ ప్రస్తుతం అధికారంలో ఉన్న కీలక నాయకుడు. ప్రజలు ఇచ్చిన అధికారంతో చట్ట ప్రకారం చర్యలు తీసుకునే స్థితిలో ఉన్నారని, అలా ఉండి కూడా హెచ్చరికల స్థాయిలో మాట్లాడటం ఎందుకన్న ప్రశ్నలు మొదలయ్యాయి.సాధారణంగా విపక్షంలో ఉన్న పార్టీలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాయి, విమర్శలు చేస్తాయి. అది రాజకీయంగా సహజమే. ప్రస్తుతం ఆ స్థానంలో వైసీపీ ఉంది. వారు ప్రభుత్వం తప్పు చేసినా చేయకపోయినా ప్రశ్నలు లేవనెత్తుతారు. అప్పుడు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అవుతుంది. ప్రజల దృష్టి ఎప్పుడూ పాలకులపైనే ఉంటుందన్న విషయం నాయకులు గుర్తుంచుకో వాలన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధికారంలో ఉన్నవారు ఆవేశం చూపిస్తే, అదే ప్రజల్లో చర్చగా మారుతుంది. సమస్యలకు పరిష్కారాలు చూపాల్సిన బాధ్యత పాలకులపై ఉంటుందని పలువురు చెబుతు న్నారు. అయితే పవన్ ఈ రీతిలో మాట్లాడటానికి వెనుక వ్యూహం ఉందని కొందరు విశ్లేషకులు అంటున్నారు. గత కొంతకాలంగా పార్టీ క్యాడర్‌పై ఆయన దృష్టి తక్కువగా ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం వారిని ఉత్సాహపరిచేందుకు ఈ తరహా మాటలు ఉపయోగిస్తున్నారని అంచనా వేస్తున్నారు. క్యాడర్‌కు సందేశం ఇవ్వాలంటే పార్టీ సమావేశాల్లో మాట్లాడటం సరైనదని, ప్రభుత్వ కార్యక్రమాల్లో మాత్రం భాష హుందాగా ఉండాలని అభిప్రాయం వినిపిస్తోంది. ఇదే సమయంలో గతాన్ని గుర్తు చేసే వారు కూడా ఉన్నారు. 2019 ఎన్నికల సమయంలో అధికారంలోకి రానివ్వనని చెప్పినా పరిస్థితి భిన్నంగా మారిందని వారు గుర్తు చేస్తున్నారు. అందుకే రాజకీయంగా శపథాలు, సవాళ్లకన్నా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే పనులు చేయడం నాయకులకు మేలు చేస్తుందని భావిస్తున్నారు. పవన్ నుంచి ప్రజలు కూడా అదే ఆశిస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.

**పవన్ మార్క్**

పరిపాలనలో ఫలితాలు సాధించడమే కాకుండా, రాజకీయ వ్యూహాలలోనూ పవన్ కళ్యాణ్ తనదైన శైలిని చూపించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడడంలో ఆయన పాత్ర అత్యంత కీలకమైంది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ , భారతీయ జనతా పార్టీ ( మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, మూడు పార్టీల కలయిక అవసరమని ముందుగానే స్పష్టంగా చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనకు ముగింపు పలకాలంటే ఐక్యతే మార్గమని ఆయన రాజకీయంగా ధైర్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు గారి అరెస్టు సమయంలో బహిరంగంగా సంఘీభావం ప్రకటించి, రాజకీయంగా స్పష్టమైన వైఖరిని వెల్లడించడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. అదే సమయంలో బీజేపీని కూటమిలోకి తీసుకురావడంలో, టీడీపీని ఎన్డీఏలో భాగం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. ఫలితంగా రాష్ట్రంలో కూటమి విజయం సాధించగా, జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ గారి మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టడంలో కూడా ఆంధ్రప్రదేశ్ పాత్ర ఉందనే అభిప్రాయం బలపడింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎం హోదాతో పాటు కీలక శాఖలు దక్కాయి. గ్రామీణ నేపథ్యం ఉన్న శాఖలే తనకు కావాలన్న ఆయన కోరిక మేరకు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల బాధ్యతలు ఆయనకు అప్పగించారు. ఈ శాఖలలో ఆయనకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర నిధులను సమర్థంగా వినియోగిస్తూ, గ్రామాల అభివృద్ధికి స్పష్టమైన దిశను నిర్ణయించారు. "పల్లె పండుగ" వంటి కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో రహదారులు, తాగునీరు, పారిశు ధ్యం, పచ్చదనం వంటి మౌలిక వసతులు మెరుగుపడ్డాయి. గత రెండు సంవత్సరాలుగా జరిగిన ఈ అభివృద్ధి పనుల ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ జాతీయ స్థాయిలో నెంబర్ వన్ గా నిలిచింది.ఈ విజయం పూర్తిగా పవన్ కళ్యాణ్ గారి పనితనం, నిర్ణయశక్తి, ప్రజల పట్ల ఉన్న నిబద్ధత వల్లే సాధ్యమైందని చెప్పవచ్చు. రాజకీయాల్లో మాటలకే పరిమితం కాకుండా, పనితో ఫలితాలు చూపిస్తున్న నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఇప్పుడు రాష్ట్రానికే కాదు, దేశానికీ గుర్తింపుగా మారుతున్నారు.

## నేడు స్వాతంత్ర సమరయోధుడు

# సర్దార్ ఉద్దం సింగ్ జయంతి



బహూశా సర్దార్ ఉద్దం సింగ్ గురించి చాలా అందికి తెలిసి ఉండదు. ఉద్దం సింగ్ ను షహీద్-ఎ-అజం అంటారు అంటే వీరులలో అగ్రజుడు అని అర్థం. ఉద్దమ్ సింగ్ పంజాబ్ లోని సంగ్రూర్ జిల్లా లోని సునం తెహసీల్ కు చెందిన కలన్ గ్రామంలో డిసెంబరు 26, 1899లో జన్మించారు.1919లో తన కళ్లముందే పంజాబ్ లేఫ్టనేంట్ గవర్నర్ మైఖేల్ ఫ్రాన్సిస్ ఓ డయ్యర్ ను జలియన్ వాలాబాగ్ లో 1200 మందిని పిట్టలను కాల్చినట్టు కాల్చడం చూసి చలించిపోయారు. ఇంత మంది రక్తం కళ్లచూసిన డయ్యర్ ను చంపకపోతే నేను భారతీయుడనే కాదు అని అక్కడి శవాలపై శపథం చేశారు. ముందుగా ఉద్దం సింగ్, భగత్ సింగ్ పని చేస్తున్న గద్దర్ పార్టీ లొ చేరారు. అక్కడే షూటింగ్ చేయడం, గూఢచర్యం చేయడం నేర్చుకున్నారు. 1935 లో బ్రిటీష్ వారు కన్నుగప్పి కాశ్మీరు చేరుకుని అక్కడి నుండి జర్మనీ వెళ్ళారు. అక్కడి నుండి కూలివాడిగా లండన్ చేరుకుని జనరల్ డయ్యర్ పై గూఢచర్యం చేయడం మొదలు పెట్టారు. లండన్ లొ అనేక రొజులు తిండిలేక నీళ్ళు తాగి బతికేవాడు.1940 లొ జనరల్ డయ్యర్ ఈస్టు ఇండియా కపెనీ సమావేశం కు వెళ్తున్నాడన్ని తెలుసుకుని ముందుగా అక్కడికి చేరుకున్నారు.

కాసేపటికి డయ్యర్ రావడంతొ మెరుపువేగంతొ అతనిముందు ప్రత్యక్షమై నా భారతీయుల ప్రాణాలకు నీకు ఇదే శిక్షరా కుక్క అంటూ కుక్కను కాల్చినట్టు కాల్చి చంపాడు. తరువాత 17 రొజులకు 1940 జూలై 31న పెంటన్‌విల్ల్ కారాగారములొ ఉద్దం సింగు ను 40 ఏళ్ల వయసులొ బ్రిటీష్ ప్రభుత్వం ఉరితీసింది. తిండి లేకపొయినా పగతొ బ్రతికేయవచ్చు అని మన సినిమాలలొ ఉపయొగించే డైలాగు ఈయన చెప్పినవే.

# దీన జన బాంధవుడు బాబా ఆమ్టే

**- నేడు ఆయన జయంతి**

నిరుపేదలు, అన్నార్తుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి బాబా ఆమ్టే.. అతని అసలు పేరు మురళీధర్ దేవదాస్ ఆమ్టే. ప్రముఖ సంఘసేవకుడిగా ప్రసిద్ధిగాంచిన బాబా ఆమ్టే ముఖ్యంగా కుష్టు రోగుల పాలిట దేవుడిగా మారినాడు.డిసెంబర్ 26, 1914లో మహారాష్ట్రలోని వార్ధా జిల్లా హింగన్‌ఘాట్‌లో ఒక ఉన్నత దేశస్థ బ్రాహ్మణ జాగిర్దార్ కుటుంబంలో జన్మించాడు. అతని అసలు పేరు మురళీధర్ దేవదాస్ అమ్టే కాగా చిన్నతనంలోనే అతన్ని బాబా అని పిలిచేవారు. బాబా అనేది ఎవరో ప్రధానం చేసిన బిరుదు కాదు అది తల్లిదండ్రులు పెట్టిన ముద్దుపేరు. న్యాయశాస్త్రంలో శిక్షణ పొందిన తరువాత వార్ధాలో న్యాయ అభ్యాసం ప్రారంభించాడు. అదే సమయంలో భారత జాతీయోద్యమ పోరాటం జరుగుతుండేది. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో అరెస్ట్ కాబడిన జాతీయ నేతల తరఫున కోర్టులలో వాదించేవాడు. క్రమక్రమంగా మహాత్మా గాంధీ వైపు ఆకర్షితుడైనాడు. గాంధీజీతో పాటు కొంత కాలం సేవాగ్రం ఆశ్రమంలో గడిపినాడు. ఆ తరువాత జీవితాంతం వరకు గాంధీజీ సిద్ధాంతాలకే కట్టుబడినాడు. వేషధారణలో కూడా గాంధీజీ వలె ఖద్దరు దుస్తులనే వాడేవాడు. గాంధీజీ వలె జీవితాంతం అణగారిన వర్గాల కృషికై పాటుపడ్డాడు.సమాజంలోని రుగ్మతలు, పేదల దీన స్థితికి చలించే ఆయన తన జీవితాన్ని కుష్టు రోగుల సేవలకు, వారి పునరావాసానికి కృషి చేశారు. పర్యావర్ణ పరిరక్షణకూ, అడవులు పెంపకానికి ఆయన కృషి చేశారు.కుష్టురోగుల సేవలకై చంద్రాపూర్ జిల్లాలో ఆనంద్‌వన్ ఆశ్రమాన్ని స్థాపించి అతను కూడా వారితోపాటే అక్కడే జీవితాన్ని గడిపి 2008, ఫిబ్రవరి 9న తన ఆశ్రమంలోనే మృతి చెందిన మహనీయుడు. ఉన్నత




కుటుంబంలో జన్మించి భోగభాగ్యాలను వదిలి అణగారిన వర్గాల మేలు కొరకై జీవితాంతం కృషిసల్పిన అతని కృషి మరవలేనిది.బాబా ఆమ్టే సేవలకు గుర్తింపుగా అనేక అంతర్జాతీయ, జాతీయ అవార్డులు వచ్చాయి. రామన్ మెగసేసే అవార్డు, జాతీయ పద్మ అవార్డులు ఆయనను వరించాయి. డిసెంబర్ 26, 2018న, సెర్చ్ ఇంజన్ గూగుల్ అతని 104వ పుట్టినరోజు సందర్భంగా, గూగుల్ డూడుల్‌తో అతనిని స్మరించుకుంది. ఆయన ఈ లోకం విడిచి వెళ్లిపోయిన ఆమ్టే కుమారుడు ప్రకాశ్ ఆమ్టే తండ్రి సేవలను కొనసాగిస్తున్నారు. ఆయన బాటలోనే నడిచి తండ్రికి తగ్గ తనయుడిగానే గుర్తింపు తెచ్చుకున్నారు.

## అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి



**సింహాద్రిపురం– సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** మాజీ ప్రధాని స్వర్గీయ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా గురువారం సింహాద్రిపురం ఆర్టీసీ కార్గో వారి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మంత్రి 101జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా జరుపు కోవడం తద్వారా సీనియర్ నాయకులు బిజెపి మాట్లాడుతూ మన సీఎం చంద్రబాబు గారు వాజ్పేయి జోడితో అనేక సంస్కరణలకు నాంది పలకడం జరిగింది. డ్వాక్రా మహిళ విషయంలో గాని అనేక సంస్కరణలు ప్రతి మహిళ పొదుపుతో అభివృద్ధి చెందే విధంగా గ్రూపులు ఏర్పాటు చేయడమైనది అప్పటికే గత ప్రభుత్వాల తప్పిదం ఈరోజు ఎన్డీఏ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు దూసుకు వెళుతుంది వాజ్పేయి పోక్రాన్ విషయం కూడా ఇతర దేశాలు కూడా తలవంచకు కూడా ఆ కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేయడం జరిగింది. ఆయన మనసును హిందూ బంధువులు మనుషులు దోచుకున్నాడు ఆయన అభిమానులు మహిళ మనలో హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అమర్నాథ్ రెడ్డి బీసీ మోషే రామాంజనేయులు మాజీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతికి ఏసుక్రీస్తు బోధనలు అవసరం

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 25 :** ప్రపంచ శాంతికి ఏసుక్రీస్తు బోధనలు ఎంతైనా అవసరమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లి లో ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మాన వుడు అన్నీ ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడని ,ఇటువంటి పరిస్థితుల్లో ఏసుక్రీస్తు బోధనలు, ఆయన జీవన విధానము ఆధునిక మానవునికి ప్రశాంతిని కలిగిస్తాయని అన్నారు. ఏసుక్రీస్తు బోధించిన బోధనలు సార్వకాలినం, సార్వజనీయం ,సార్వ ప్రాంతీయం అన్నారు. క్షమ, ప్రేమ, కరుణ, సేవ అనే ఆయన బోధనలు అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథరెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, చిన్న కోట్ల నాగరాజు, ఐచర్ రమణ, నామా వినయ్, బద్రీనాథ్ ,వేమా రాజా, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకదశకి ఉత్తర ద్వారం దర్శనం కల్పిస్తాం

### - దేవస్థానం చైర్మన్ పీవీ రమణ

**వేంపల్లె – సూర్య వాస్తవం, డిసెంబర్ 25 :** వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకదశి నాడు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పివి రమణ పేర్కొన్నారు. గురువారం స్థానిక దేవస్థానం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 30 తేది మంగళవారం వైకుంఠం ఏకదశి సంధర్భంగా దేవస్థానంకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వేంపల్లెలోని పాపాఘ్ని నది అవతల గట్టున ఉన్న ఎద్దుల కొండపై, నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకదశకి సంబంధించిన ఉత్తర ద్వారం దర్శనం కల్పించేందుకు తగు ఏర్పాట్లు చేయడం జరిగిందని చెప్పారు. వైకుంఠ ఏకదశి నాడు ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడంతో పాటు తీర్థ ప్రసాదాలు కూడ దేవస్థానం తరుపున పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వస్తారు కాబట్టి రెండు ఆలయాల వద్ద కూడ సిఐ సహకారంతో పోలీసు బందోబస్తు కూడ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. రెండు ఆలయాలకు ప్రత్యేక ఆలకరణ చేయడంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాలకు పూలతో ప్రత్యేక ఆలకరణ చేయడం జరుగుతుందని చెప్పారు. తెల్లవారుజామున 4 గంటల నుండి ఉత్తర ద్వారం దర్శనం ఉంటుందని చెప్పారు. ఎద్దుల కొండ పైకి వెళ్లి భక్తులకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, మైయిన్ బజార్ లోని శ్రీవీరాంజనీయ స్వామి ఆలయం వద్ద నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. జనవరి 1వ తేదీన ఎద్దుల కొండపైన ప్రతి ఏడాది లాగే ప్రత్యేక పూజాలు, కళ్యాణ ఉత్సాహం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైకుంఠ ఏకదశి నాడు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కటాక్షం పొందాలని కోరారు. వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం టిటిడి ద్వారా నిధులు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోవడం జరిగిందని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో ఆలయ ఇఓ హనుమంతరావు, పాలక మండలి సభ్యులు శేషగిరి, సునీల్, వరాలు, ఆలయ సిబ్బంది దాసిరెడ్డి, సుధాకర్, ప్రసాద్ లు పాల్గొన్నారు.



# భాగవతులు శాంతి ప్రదాతలు

- రామాయణం, మహాభారతం, మహాభాగవతం భారతీయ సంస్కృతికి ప్రతిరూపాలు
- భాగవతులకు రాష్ట్ర ప్రభుత్వం కళాకారుల పెన్షన్ సౌకర్యం కల్పించాలి
- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**పులివెందుల రురల్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** భాగవతులు శాంతి ప్రదాతలని, భాగవతులకు రాష్ట్ర ప్రభుత్వం కళాకారుల పెన్షన్ సౌకర్యం కల్పించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. గురువారం ఎర్రగుంట్ల మండలం, చిలంకూరు గ్రామంలో జ్వాలా నరసింహస్వామి దేవాల యంలో భాగవత సప్తాహం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ న రెడ్డి తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ అంగట్లోఅన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉంది అన్నట్లు ఆధునిక మానవుడు అన్ని ఉండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు .ఈ పరిస్థితిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు ,ఆధ్యాత్మికవేత్తలతో సమాలోచనలు ఆధునిక మానవునికి ప్రశాంతిని కలిగి స్తాయన్నారు. రామాయణం ,మహాభారతం ,మహాభాగవతం ఈ పురాణ ఇతి హాసాలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతి రూపాలని ,భారతీయ సమాజాన్ని సక్రమ మార్గంలో నడిపించే దిక్సూచికలని తులసి రెడ్డి అన్నారు. రామాయణం ఒక ఆదర్శ శాస్త్రం. మహాభారతం ధర్మశాస్త్రం ,నీతిశాస్త్రం. మహాభాగవతం మోక్షశాస్త్ర మన్నారు. శ్రీమన్నారాయనుని



దశావతార గాథావైభవ వర్ణనే మహాభాగవతం. ధ్రువుడు, ప్రహ్లాదుడు, అంబరీష్యుడు ,ముచికుందుడు, కుచేలుడు తదితర భాగవతోత్తముల గాథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించే మోక్షశాస్త్రం భాగవతం. భాగవతాన్ని భక్తితో పఠించినా, విన్నా మోక్ష ప్రాప్తి కలుగుతుందని ప్రతీతి. కలియుగ ఆరంభంలో గంగానది తీరాన భాగవత సప్తాహమ్ నిర్వహించి పరీక్షిత్తు మహారాజు మోక్ష ప్రాప్తి పొందాడని ప్రతీతి.చిలంకూర్ గ్రామంలో భాగవత సప్తాహం నిర్వహించడం చాలా సంతోషకరమని తులసి రెడ్డి అన్నారు .భాగవతులు నిరంతరం భాగవత సప్తాహం కార్యక్రమంలో పాల్గొంటూ ఆధ్యాత్మిక పరిమళాలను సమాజంలో ప్రసరింపజేస్తూ సమాజంలో శాంతికి దోహదపడుతున్నారు. వారిలో అనేకులు ఆర్థికంగా బలహీనురు .కళాకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించినట్లే భాగవతులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమానికి ఎగువపల్లికి చెందిన కృష్ణంపాటి గంగిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భాగవతులు మీడియా ఇంచార్జ్ యాగంటి బాలకృష్ణారెడ్డి, పాముల బ్రహ్మానంద రెడ్డి, సుబ్రహ్మణ్య శర్మ, సాయి, జయరామిరెడ్డి, జయ రామయ్య, పుల్లారెడ్డి, రాజేంద్రప్రసాద్ ,జయరామిరెడ్డి, కృష్ణారెడ్డి ,దర్శన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న ,ఐచర్ రమణ , చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సుమతికి టీడీపీ నాయకుల సన్మానం



**గాండ్లపెంట– సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** గాండ్లపెంట మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో టీడీపి మండల నాయకులు మర్యాద పూర్వకంగా ఎస్ఐ సుమతిని కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ శాంతి భద్రతలు పట్ల నిశ్పక్ష పాతం గా వ్యవహరించాలని, సమస్యా త్మక గ్రామాలలో ప్రత్యేక దృష్టి సారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గొద్దువెలగల ప్రసాద్, మాజీ మండల కన్వీనర్ కొండయ్య, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు అప్పిరెడ్డి వెంకట రమణారెడ్డి, సొసైటి బ్యాంకు చైర్మన్ రామాంజులు రెడ్డి, అక్రమ్ భాష, దొనకొండ ఆనంద్, సాకే పవన్ ,బావా, ఫీల్డ్ అసిస్టెంట్ బాబ్దీన్, సెల్ పాయింట్ మధు నాగ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక క్రిస్మస్ : ఎస్పీ

### - జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### - కేక్ కట్ చేసి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో క్రిస్మస్ పర్వదినాన్ని గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గురువారం నాడుపోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని చర్చిలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు మరియు పోలీసు అధికారులు, సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ... క్రిస్మస్ పర్వదినం ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను కాపా డేందుకు పోలీసులు అంకితభావంతో పనిచేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఆర్ ఐ లు పవన్ కుమార్, చర్చి కమిటీ సభ్యులు సి.ఐ సుబ్బరాయుడు, హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ , కానిస్టేబుళ్లు ఈశ్వర్ , ప్రవీణ్ , రాజారత్నం, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, ఫాస్టర్ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దాదాపీర్ పుట్టిన రోజు వేడుకలు




**వేంపల్లె – సూర్య వాస్తవం, డిసెంబర్ 25 :** కడపజిల్లా ఆమ్ఆద్మీపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్ పుట్టిన రోజు వేడుకలు వేంపల్లెలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. వేంపల్లి మండల ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు పట్టణంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఒకరినొకరు స్వీట్లు తినిపించుకుని జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్ కు పెద్ద ఎత్తున పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి ప్రార్థించారు. దాదాపీర్ ఆమ్ ఆద్మీ పార్టీ కోసం ఎనలేని కృషి చేస్తున్నారని అభిమానులు కొనియాడారు. ఈయన మరెన్నో ఉన్నత పదవులు అలంకరించి ఆమ్ ఆద్మీ పార్టీకి మరిన్ని సేవలు అందించి పార్టీని మరింత బలోపేతం కోసం కృషి చేయాలని అభిమానులు పేర్కొన్నారు. దాదాపీర్ పుట్టిన రోజు వేడుకల్లో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా రహమతుల్లా, వేంపల్లి మండల ఆప్ సభ్యులు గౌస్,అహమద్, ఖదీర్, హైదర్, రామాంజనేయులు, అల్లాబకాష్ తదితరులు పాల్గొని పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంధులకు అన్నదానం

**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** పులివెందుల పట్టణం కచేరీ రోడ్ గీత మందిరం పక్కన ఉన్న శ్రీవీరనారాయణా స్వామి అంధుల ఆశ్రమం లోతాడిమర్రి రాజేశ్వరి ప్రకాష్ బాబు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఏపీ ఎస్పీఎఫ్ దంపతుల కుమారుడు ఆదేష్ బాబు, ఇంజినీర్, నూతనంగ ఉద్యోగంలో చేరిన సందర్భంగా, అన్న దానం, వాషింగ్ మెషిన్, టేబుల్స్, నిత్యావసర సరకులు అందజేశారు. తాడిమర్రి ఆదేష్ బాబుమాట్లాడుతూ,మానవ సేవ యే మాధవ సేవ, సేవ చేయడం ప్రతి మనిషి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ రవిశంకర్, ఏపీ ఎస్పీఎఫ్ సిబ్బంది, మిశ్రా, రాజారావు, పీరంబాష, ఆశ్రమం నిర్వహకులు అనిమెల రామ మోహన్, తదితరులు పాల్గొన్నారు...





## ఆలయ అర్చక వేతన సమస్య పరిష్కారం

**వేంపల్లి –సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** వేముల కొత్తపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అర్చక వేతనం సంవత్సరం నుండి పొందని కారణంగా ఆలయ అర్చకుడు వెంకట్ రెడ్డి గత సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన నందు ఇచ్చిన ఫిర్యాదు కు కడప ఏసి శంకర్ బాలాజీ సత్వరమే స్పందించి 24 గంటల లోపు పరిష్కారం మార్గం ఇవ్వడం జరిగిందని శ్రీనరసింహ స్వామి ఆలయ అర్చక పూజారి వెంకటరెడ్డి తెలిపారు. పూజారికి చెందవలసిన అర్చక వేతనాన్ని చెక్కు రూపంలో వేంపల్లి ఆలయ ఈవో హనుమంతరావు చేతుల మీదగా ఇవ్వడం జరిగిందని, సత్వరమే స్పందించిన కడప ఏ సి శంకర్ బాలాజీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పి. వి రమణ, కంప్యూటర్ ఆపరేటర్ ఇ. వి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## కడప జిల్లా పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిగా షేక్ మహమ్మద్ రఫీ

### - పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తా మమ్మద్ రఫీ



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** కడప జిల్లా పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శిగా షేక్ మహమ్మద్ రఫీ నియామకమైనట్లు టిడిపి శ్రేణులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవిని కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అదేవిధంగా పులి వెందుల నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కడప జిల్లా వ్యాప్తంగా టిడిపి అభివృద్ధి లక్ష్యంగా విధేయుడుగా పనిచేస్తానని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి గెలుపు తథ్యమని రాష్ట్ర ప్రజలంతా కూటమి ప్రభుత్వానికి ఎక్కడ చూసినా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.

## వైభవంగా మహా అంబులం పూజ

### - అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్

### - అంబులం పూజతో పరవశించిన అయ్యప్పలు




**పామిడి– సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో అంబులం పడిపూజ కార్యక్రమానికి గుత్తి వీరు సామి, ప్రసాద్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప నామస్మరణతో మారుమోగించారు. ప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అంబులం పూజను అయ్యప్ప మాలధారణ భక్తులుతో కలిసి అయ్యప్ప భజనలతో మారు మోగిన హను మాన్ టాకీస్ రోడ్డు అయ్యప్ప స్వామి విగ్రహానికి స్వాముల ఆధ్వర్యంలో అభిషేకం పూజలు నిర్వహించి, స్వామి వారికి పూజాధి కార్యక్రమాలు చేసి, స్వామియే శరణమయ్యప్ప అంటూ మాలాధారణ భక్తులు పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు పామిడి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సి.ఇ.ఓ. సంతోష్ రెడ్డి డైరెక్టర్ రమణ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదానాలను స్వీకరించారు. పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు శివ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## అంబరం...క్రిస్మస్ సంబరం

### - సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 25 :** మండల కేంద్రంలోని లక్కిరెడ్డిపల్లి సెయింట్ జోసెఫ్ క్యాథలిక్ చర్చి, లూథరన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా చర్చిలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. బుధవారం అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు క్రిస్మస్ ఆరాధనను నిర్వహించారు. చర్చి బృందం ప్రతినిధులు ప్రత్యేక గీతాలను ఆలపించారు. రెవరెండ్ ఫాదర్ ఎల్. విజయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరాధనతో క్రిస్మస్ వేడుకను ప్రారంభించారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి చిన్నారులతో కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు జననం వల్ల లోకానికి వెలుగు వచ్చిందని అన్నారు. క్రీస్తు జననం, మానవాళికి ఆయన అందించిన సందేశంతో పాటుగా, శాంతి, ప్రేమ, ఆదరణలపై యేసు ప్రభువు ప్రపంచానికి చాటిచెప్పిన అంశాలను ఆయన వివరించారు. ఈ ఆరాధన కార్యక్రమంలో క్రైస్తవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శం

**- యేసు నామంలో సన్మార్గం నడుస్తున్న క్రైస్తవులు ఆదర్శనీయం...**
**- క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్**





**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** క్రీస్తు బోధనలు ప్రపంచం మానవాళికి ఆదర్శనీయమని, ఏసు నామంతో సన్మార్గంలో నడుస్తున్న క్రైస్తవులు ఆధ్యాత్మిక సన్నిధిలో గడపడం గొప్ప విషయమని, లేని దానికోసం ఆలోచిస్తూ అసూయా, ఈర్ష ద్వేషాలు పెంచుకుంటూ జీవితాన్ని కష్టమయం చేసుకోవడం కంటే..! ఉన్నదాంట్లో సంతృప్తిగా జీవనాన్ని కొనసాగించడం ఎంతో ఆనందాన్నిస్తుందని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్ ఉద్బోధించారు. గురువారం మహనీయుడు యేసయ్య పుట్టినరోజు పురస్కరించుకొని పులివెందుల పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీస్తు జననం ఒక అద్భుతమని, మానవాళికి ఇచ్చిన ఒక గొప్ప సందేశమే ఆయన జీవితమన్నారు. పరులకు సేవ చేయడం అందులోనే సంతృప్తి పొందడం అన్నది క్రైస్తవుల్లో ఉన్నంతగా ఇతరులలో ఎక్కడ చూడలేమన్నారు. యే ఆసుపత్రికి వెళ్లిన ఎక్కువ మంది నర్సులు క్రైస్తవలే రోగులకు సేవలు అందిస్తూ ఉంటారన్నారు. వారికి సేవాభావం ఎక్కువ కాబట్టే ఆ సేవలోని తమ సంతోషాన్ని చూసుకుంటానన్నారు. అలాగే మానవ సేవలో అనేక రూపాల్లో క్రైస్తవులు కనిపిస్తారన్నారు. మదర్ తెరిసా జీవనం మనందరికీ ఓ ఆదర్శమని, అలాగే నిత్యం ఎక్కడో ఒకచోట మానవ సేవలో తరిస్తున్న వారిని చూస్తూనే ఉంటామన్నారు. అనేక అంశాలతో ఇమిడివున్న క్రీస్తు బోధనలో కనీసం 20, 30 శాతం మన నిజజీవితంలో పాటించగలిగితే మన జీవితం ఎంతో సుఖవంతంగా ముందుకు సాగిపోతుందన్నారు. ఉన్న దానితో సంతృప్తి పడుతూ జీవనం సాగిస్తే అంతకంటే ఆనందం మరొకటి ఉండదన్నారు. అలాంటి అద్భుతమైన జీవన మార్గాన్ని ఏసుక్రీస్తు మనకు చూపెట్టారన్నారు. పదిమంది గురించి ఆలోచిస్తూ వారి బాగోగుల గురించి పట్టించుకొంటూ... సాగుతున్న క్రైస్తవుల జీవన మార్గంలో తాను కూడా ఈరోజు పాలుపంచుకునందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ పవిత్ర దినాన క్రైస్తవ సోదర, సోదరీమణులతో కలుసుకునే అవకాశం కల్పించిన ఫాదర్, చర్చి వివాహకులకు కోలా ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి




**పులివెందుల– సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** పులి వెందుల పట్టణంలో ఈనెల 28వ తేదీ నిర్వహించనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని హిందూ బంధువులు విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన నిర్వాహక సమితి సభ్యులు కోరారు. శుక్రవారం స్థానిక వాసవి ఫంక్షన్ హాలులో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నూరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా హిందువులను చైతన్య పరిచేందుకు, దేశంలో దాదాపు 81 వేల చోట్ల హిందూ సమ్మేళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అందులో భాగంగా పులివెందుల పట్టణంలోని అలవలపాడు రోడ్డులో ఉన్న వాసవి ఫంక్షన్ హాల్లో ఈ నెల 28వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి హిందూ సమ్మేళనా కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో శ్రీ భువనేశ్వర పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ కమలానంద భారతి, అనంతపురం విభాగ్ కార్య ముఖ్యపక్ష జగదీశ్వర ప్రసాద్ లు హాజరై ప్రసంగములో హిందూ ధర్మం, ఆచారాల గురించి వివరిస్తారన్నారు. అలాగే భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ హిందూ సమ్మేళనా కార్యక్రమానికి ప్రతి హిందువు హాజరై, హిందువుల ఐక్యతను చాటి హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# భక్తులు ఆలయ అభివృద్ధికి సహకరించండి

**- ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య**
**- షిరిడి సాయిబాబా ఆలయంలో ధనుర్మాస పూజలు**
**- ప్రత్యేక అలంకారంలో సాయినాధుడు**



**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** పులి వెందులలో పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ధనుర్మాసని పురస్కరించుకొని గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ధనుర్మాసంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

**ఆలయ అభివృద్ధికి సహకరించండి**

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### సబ్ ఇన్‌స్పెక్టర్‌గా

# డి.శోభ బాధ్యతలు స్వీకరణ



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ గా డి.శోభ గురువారం బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం సబ్ ఇన్‌స్పెక్టర్ శోభా మాట్లా డుతూ ప్రజల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తూ చట్ట వ్యవస్థలను మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. నేరాల నియంత్రణ, ప్రజలతో సమన్వయం పెంచుతూ పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ పోలీసు సిబ్బంది ఎస్ఐ శోభ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# వాసవి మాతకు ప్రాకారోత్సవం

**వేంపల్లి-సూర్య వాస్తవం, డిసెంబర్ 25 :** వేంపల్లెలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ధనుర్మాసం పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా గురువారం ఆలయ అర్చకులు ఇంద్ర కంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సూర్యోదయానికి ముందు ఏకా వర్తి,ద్వితీయా వర్తి,తృతీయా వర్తి,పంచా వర్తి, నక్షత్ర, రథ, కుంభ హారతులతో పాటు మహా మహా మంగళ హారతి వేద మంత్రోచ్చారణతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధనుర్మాసంలో ప్రతిరోజు విశేష పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే



వాసవి మాతను పల్లకిలో కూర్చోబెట్టి భుజాల మీద ఆలయంలో ప్రాకారోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. వేంపల్లె పట్టణ ఆర్యవైశ్య మహిళలు లలితా సహస్ర నామాలు, వాసవి అష్టోత్తర నామావలి పారాయణం చేశారు. ధనుర్మాసం పూజలు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు రాయవరం సుబ్బు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యే శ్వరమ్మ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వా హకులు మిట్టా మోహన్ రావు, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, ఆర్యవైశ్య మహిళా మండలి, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఊడవగండ్ల వాసికి వైవియూ డాక్టరేట్

- గ్రామానికి గర్వకారణమైన ఘనత
- పట్టుదలకి ప్రతీకగా నిలిచిన సిరిగిరెడ్డి రామమోహన రెడ్డి

**తొండూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** మండలంలో ఊడవగండ్ల గ్రామానికి చెందిన సిరిగిరెడ్డి రామమోహన రెడ్డి విద్యారంగంలో మరో ఉన్నత శిఖరాన్ని అధిరోహించారు. యోగివేమన యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేయడం గ్రామ ప్రజల్లో అపారమైన ఆనందం, గర్వభావాలను కలిగించింది. ఒక సాధారణ గ్రామీణ కుటుంబంలో పుట్టి, పట్టుదలతో పరిశోధన రంగంలో ఈ స్థాయికి చేరుకోవడం యువతకు గొప్ప స్ఫూర్తిగా నిలుస్తోంది. రసాయన శాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.సి. గంగిరెడ్డి పర్యవేక్షణలో "డెవలప్మెంట్ ఆఫ్ గ్రీన్ సింథటిక్ మెథడాలజీ, అప్టో ఎలక్ట్రానిక్ ప్రాపర్టీస్" అనే కీలక అంశంపై సిరిగిరెడ్డి రామమోహన రెడ్డి పరిశోధన నిర్వహించారు. పర్యావరణానికి హాని కలగకుండా, ఆధునిక అవసరాలకు అనుగుణంగా రసాయన సంశ్లేషణ పద్ధతులను అభివృద్ధి చేయడమే ఈ పరిశోధన ప్రధాన లక్ష్యం. హరిత రసాయన శాస్త్రానికి దోహదపడేలా రూ పొందించిన ఈ అధ్యయనం శాస్త్రీయ వర్గాల్లో ప్రశంసలు



అందుకుంటోంది. ఈ పరిశోధనలో భాగంగా ఆయన ఆరు పరిశోధన పత్రాలను ప్రతిష్ఠాత్మక జాతీయ, అంతర్జాతీయ జర్నల్లలో ప్రచురించడం విశేషం. పరిశోధన ఫలితాలు భవిష్యత్తులో పర్యావరణహిత సాంకేతిక అభివృద్ధికి, పరిశ్రమల అవసరాలకు ఉప యోగపడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రా యపడుతున్నారు. ప్రస్తుతం సిరిగిరెడ్డి రామమోహన రెడ్డి అన్నమయ్య జిల్లా ఓబుళవారిపల్లిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహి స్తున్నారు. బోధనతో పాటు పరిశోధనకు సమాన ప్రాధాన్యతనిస్తూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆలోచనలను పెంపొందించేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. తరగతి గదిని కేవలం బోధనకు పరిమితం చేయకుండా, ప్రయోగాత్మక విద్య, నూతన ఆవిష్కరణల వైపు విద్యార్థులను ప్రోత్సహించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతం నుంచి కూడా ఉన్నత విద్యా శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన జీవితం స్పష్టంగా నిరూపిస్తోంది. విద్యపై నమ్మకం, కష్టపడి సాధించే తత్వం ఉంటే ఎలాంటి అడ్డంకులైనా అధిగమించవచ్చని యువతకు ఆయన ఒక స్ఫూర్తి దాయక ఉదాహరణగా నిలిచారు. ఈ సందర్భంగా ఊడవగండ్ల గ్రామ ప్రజలు, బంధువులు, మిత్రులు, సహచరులు, విద్యార్థులు ఆయనను ఘనంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విద్యా, పరిశోధనా విజయాలు సాధించాలని ఆకాంక్షలు వ్యక్తం చేస్తు న్నారు. ఈ డాక్టరేట్ డిగ్రీతో సిరిగిరెడ్డి రామమోహన రెడ్డి వ్యక్తిగత విజయమే కాకుండా, ఊడవగండ్ల గ్రామానికి, అన్నమయ్య జిల్లాకు గర్వకా రణంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఎస్ఐ-2గా అమీర్ ఖాన్ బాధ్యతల స్వీకరణ

**గుత్తి - సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** గుత్తి పోలీస్ స్టేషన్లో ఎస్సై-2గా అమీర్ ఖాన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో విడపనకల్లు పోలీస్ స్టేషన్లో ట్రైనీ ఎస్ఐగా పనిచే సి బదిలీపై గుత్తికి వచ్చారు. ముందుగా గుత్తి సీఐ రామారావును కలిసి రిపోర్ట్ చేశారు. అనంతరం అమీర్ ఖాన్ మాట్లాడుతూ...అసాంఘిక



కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

# కదిరి నారాయణ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కదిరి- సూర్య వాస్తవం, డిసెంబర్ 25 :** పట్టణంలోని నారాయణ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు మేరీ మాత, జీసస్, శాంతా క్లాజ్ వేషధారణలో ఎంతగానో అలరించారు, ఈ కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు క్రిస్మస్ వేడుకల ప్రత్యేకతను, వాటి విశిష్టతను తెలివి చెప్పడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వారికి శిక్షణను ఇస్తున్నామని తెలిపారు విద్యతో పాటు విషయంతో కూడిన అభ్యసించడంలో నారాయణ పాఠశాల ఎప్పటికీ ముందస్తులో ఉంటుందని పేర్కొన్నారు, అనంతరం ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేస్తూ వారికి అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అకాడమిక్ ప్రిన్సిపల్ జి విష్ణువర్ధన్ రెడ్డి, ఏవో , జక్రియ, ప్రోగ్రాం ఇంచార్జ్ రెడ్డి హరిత, ఈ కిడ్స్ ఇంచార్జ రాసినేని హరిత, ఈ ఛాంప్స్ ఇంచార్జ నియామత్, ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది, విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలు ప్రేమ, కరుణ, సుఖ శాంతులతో జీవించాలి

- క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** " రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు. ప్రేమ, శాంతి, దయ, కరుణ, సేవ అనే విలువలను ప్రపంచానికి చాటిన యేసుక్రీస్తు జన్మదినాన్ని ఈ పవిత్ర రోజున మనం స్మరించు కుందాం. ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సమృద్ధి వెల్లివిరియాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆకాంక్షిస్తున్నాను. పరస్పర సహకారం, సోదరభావంతో ముందుకు సాగుతూ రాష్ట్ర అభివృద్ధికి



కలిసి కృషి చేద్దాం. మానవుల పాప రక్షణార్థం ఈ లోకానికి మానవ రూపంలో జన్మించిన యేసుక్రీస్తు లోక రక్షకుడు. తన ప్రాణాలను సైతం అర్పించిన త్యాగమూర్తి. ప్రేమ కలిగి నీవల్లే నీ పొరుగు వారిని ప్రేమించు అనే సందేశంతో తన ప్రేమను ఈ లోకానికి అందించిన ప్రేమ మూర్తి. కామ, క్రోధ, లోబ, మోహ, మద మత్సర్యంలు జయించిన కరుణా మయుడు. ఈ క్రిస్మస్ మీ అందరి జీవితాల్లో కొత్త ఆశలు, వెలుగులు నింపాలని మనః స్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

## క్రిస్టియన్ కాలనీలో క్రిస్మస్ వేడుకలు




**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** వేంపల్లిలోని క్రిస్టియన్ కాలనీలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నడు. కాలనీ నివాసులు అతనికి శాలువా కప్పి పూలదండ వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ గురించి వివరిస్తూ క్రమశిక్షణ, ప్రేమ, శాంతి, సహనం, సేవ భావం వంటి అనేక అంశాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగరాజు, గంగాధర్, విజయ రాజు, మధుబాబు, కిరణ్, యోహాను, రాజరత్నం, పకీరప్ప పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైఎస్ జగన్



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 25 :** మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి క్రిస్మస్ సందర్భంగా పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో గురువారం పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఏసుప్రభు వాక్యాల 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ఏసుప్రభువును ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ విజయమ్మ, వైయస్ ప్రకాష్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, త్యాగరాజు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేస్తా

- ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపి, సన్మానించిన మొహమ్మద్ రఫీ



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 25 :** కడప జిల్లా పార్లమెంటు కార్యనిర్వహణ కార్యదర్శిగా నియమితులైన షేక్ మొహమ్మద్ రఫీ గురువారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నివాసానికి వెళ్లి రాంగోపాల్ రెడ్డిని దృశ్యాలువతో సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన రాంగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను అన్నారు. నాపైనమ్మకంతో కట్టబెట్టిన ఈ పదవికి న్యాయం చేస్తానన్నారు. జరగబోయే ఎన్నికలలో టిడిపి గెలిపే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నీపై నమ్మ కంతో కట్టబెట్టిన పదవికి న్యాయం చేయాలన్నారు. పార్టీ కార్య క్రమాలలో చురుగ్గా పాల్గొని ఇంకా పై పదవులకు వెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరా రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు టీడీపీ నాయకుల సన్మానం



**గాండ్లపెంట - సూర్య వాస్తవం, డిసెంబర్ 25 :** గురువారం మండల టిడిపి నాయకులు ఏంఎల్ఏ కందికుంట వెంకట ప్రసాద్ ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గొడ్డువెలగల ప్రసాద్




మాట్లాడుతూ కంది కుంట వెంకట ప్రసాద్ అన్న తనపై నమ్మకం ఉంచి కన్వీనర్ పదవి ఇచ్చిన ందుకు నేను విశ్వాస భాధ్యుడనై అహర్నిశలు పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని తెలియచేశారు..ఈ కార్య క్రమంలో, మాజీ కన్వీనర్ కొండయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ రామాంజులురెడ్డి, దొనికొండ ఆనంద్, అక్రమ భాష,షేక్ ఆసిఫ్, సికిందర్, స్టూడియో సనావుల్లా, నరసింహులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి సోమవారం గ్రీవెన్స్‌లో అర్జీలు తీసుకొనబడును: తహసిల్దార్

**పామిడి - సూర్య వాస్తవం, డిసెంబర్ 25 :** ప్రతి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక(గ్రీవెన్స్ సెల్) నిర్వహిస్తున్నాం. కావున మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఏసమస్యలు ఉన్నా ఆరోజు మాత్రమే అర్జీలు తీసుకొని రావాలని తహసిల్దార్ షర్మిల విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు వినడానికి అర్జీలు తీసుకోవడానికి ప్రత్యేకంగా ప్రతి సోమవారము తహసిల్దార్ కార్యాల యంలో గ్రీవెన్స్ డే ప్రజా పరిష్కార



వేదికగా కేటాయించిందని,వాటిని ప్రజలు అనుసరించడం లేదని, ఇతర దినములలో ఎప్పుడు పడితే అప్పుడు అర్జీలు తీసుకొని రావడం కార్యాలయంలోని అధికారుల విధులకు అంతరాయం కలిగిస్తున్నారన్నారు. వారం మంతటా గ్రీవెన్స్ సెల్ అర్జీల పరిష్కారంతోపాటు జిల్లా అధికారుల ఆదేశాల నివేదికలు సమకూర్చడంలో పని భారంతో సతమతమవుతున్నామని, కార్యాలయంలో సిబ్బంది భోజన సమయంలో కూడా అర్జీలతో వచ్చి రభసలు చేయడం భావ్యం కాదన్నారు. వారమంతట అర్జీలు తీసుకొని వస్తు డంతో విధులకు తీరని ఆటంకం కలుగుతావుంది అన్నారు. కావున ఎంతటి సమస్య అయినా కార్యాలయంలో జరుగు తున్న ప్రజా పరిష్కార వేదిక గ్రీవెన్స్ సెల్లో విన్నవించుకోవచ్చు అర్జీలు ఇవ్వాలని ప్రత్యేకంగా మరి మరీ తెలిపారు.




# నేటి క్రిస్మస్ బరిలో 8 విభిన్న చిత్రాలు

క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని గురువారంనాడు పలు సినిమాలు థియేటర్లలో విడుదల కానున్నాయి. బాక్సాఫీస్ దగ్గర స్టార్ హీరోల సందడి లేకపోయినా, 8 విభిన్న చిత్రాలు పోటీ పడుతున్నాయి. 'ఛాంపియన్', 'శంబాల', 'దండోరా', 'ఈషా', 'పతంగ్' 'బ్యాడ్ గాళ్స్' వంటి ఆరు తెలుగు సినిమాలు విడుదలవుతున్నాయి. వీటితో పాటు వృషభ', 'మార్క్' వంటి రెండు డబ్బింగ్ సినిమాలు కూడా బరిలో దిగాయి. వీటిల్లో కొన్ని చిత్రాలు పెద్ద నిర్మాణ సంస్థల సపోర్టుతో థియేటర్లలోకి వస్తున్నాయి. ఇవన్నీ గురువారంనాడు విడుదలయ్యే సినిమాలే.

**ఛాంపియన్ :** నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా తెరకెక్కిన పీరియాడికల్ స్పోర్ట్స్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కింది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించారు. స్వప్న సినిమాస్ బ్యానర్‌లో రూపొందింది. ఫుట్‌బాల్ నేపథ్యంలో ఇండియాకి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్ రాష్ట్రంలో జరిగిన కథ ఇది.

**శంబాల :** ఆది సాయికుమార్ కెరీర్‌లో కీలకమైన సినిమా 'శంబాల'. యుగంధర్ ముని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అర్చన అయ్యర్ కథానాయిక. సస్పెన్స్, బలమైన ఎమోషన్స్, ట్విస్టులు, మిస్టరీ మిక్స్‌చేసి తీసిన సినిమా ఇది. సరికొత్తగా తెరకెక్కిన ఈ చిత్రంపై చిత్ర యూనిట్ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించింది.

**దండోరా :** శివాజీ, నవదీప్, బిందు మాధవి, నందు, రవికృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించారు. సామాజిక అంశాలతో కూడిన ఎమోషనల్ హార్డ్ హిట్టింగ్ డ్రామాగా ఈ చిత్రాన్ని రూపొందించారు. టీజర్, ట్రైలర్, సాంగ్స్ బాగా ట్రెండింగ్‌లో ఉన్నాయి.

**ఈషా :** అఖిల్‌రాజ్, త్రిగుణ్, హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలు పోషించిన తాజా చిత్రమిది. శ్రీనివాస్ మన్నె తెరకెక్కించారు. ఇదొక హారర్ థ్రిల్లర్ మూవీ. బన్నీ వాసు, వంశీ నందిపాటి కలిసి విడుదల చేస్తున్నారు.

**పతంగ్ :** ప్రీతి పగడాల, ప్రణవ్ కౌశిక్, వంశీ పూజిత్ ప్రధాన పాత్రల్లో నటించారు. డి.సురేష్ బాబు సమర్పణలో ప్రణీత్ ప్రత్తిపాటి ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించారు. ఇందులో గౌతమ్‌మేనన్, ఎస్పీ చరణ్ కీలక పాత్రలు పోషించారు.

**బ్యాడ్‌గాళ్స్ :** '30 రోజుల్లో ప్రేమించడం ఎలా' డైరెక్టర్ ఫణి ప్రదీప్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో రేణు దేశాయ్ కీలక పాత్రలో నటించారు. అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, రోహన సూర్య ప్రధాన పాత్రలు పోషించారు.

**వృషభ :** మలయాళ స్టార్ మోహన్‌లాల్ నటించిన ఫాంటసీ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన చిత్రమిది. మలయాళంతో పాటుగా తెలుగులోనూ విడుదల కాబోతోంది. తెలుగులో గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ రిలీజ్ చేస్తోంది.

**మార్క్ :** కిచ్చా సుదీప్ నటించిన 'మార్క్' అనే క్రైమ్ యాక్షన్ డ్రామా కూడా గురువారంనాడు విడుదల కానుంది.

## 'ది రాజా సాబ్' క్రిస్మస్ ట్రీట్

ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ జోడీగా నటించిన చిత్రం 'ది రాజా సాబ్'. మారుతి దర్శకత్వంలో ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో జనవరి 9న విడుదల కానుంది. క్రిస్మస్ పండుగను పురస్కరిం చుకుని నిర్మాణ సంస్థ 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీ' 'రాజే యువరాజే..' అంటూ సాగే పాట ప్రోమోను విడుదల చేస్తూ ట్రీట్ చేసింది. థమన్ సంగీతాన్ని అందిం చారు. హర్రర్ కామెడీ ఎంటర్టైనర్ గా ఈ సినిమా తెరకెక్కిన విషయం తెలిసిందే.






# సిరీస్ ఇక్కడే సాధించాలి

- నేడు భారత్, శ్రీలంక మహిళల మధ్య మూడో టి20
- రాత్రి 7.00గంఎఎల నుంచి



**తిరువనంతపురం:** శ్రీలంక మహిళలతో విశాఖపట్నం వేదికగా జరిగిన తొలి రెండు టి20ల్లో ఘన విజయం సాధించిన భారతజట్టు ఇక సిరీస్‌పై దృష్టి సారించింది. ఐదు టి20ల సిరీస్‌లో భాగంగా తొలి రెండు టి20ల్లో గెలిచి 2-0 ఆధిక్యతలో నిలిచిన భారత్.. మూడో టి20లోనూ గెలిస్తే సిరీస్‌ను కైవసం చేసుకోనుంది. ముఖ్యంగా రెండో టి20లో శ్రీలంక బ్యాటర్లు తొలుత రాణించినా.. ఆ తర్వాత స్పిన్నర్లు శ్రీచరణి, వైష్ణవి శర్మ లంక బ్యాటర్లను కట్టడి చేయడంలో సఫలీకృతులయ్యారు. దీంతో ఆ జట్టు ఒక దశలో భారీస్కోర్ దిశగా పయనించినా.. ఆ తర్వాత కేవలం 128 పరుగులకే పరిమితమైంది. ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌ను చేజిక్కించుకున్న అనంతరం భారత మహిళలజట్టు బలీయంగా మారింది. శ్రీలంకతో జరిగిన తొలి రెండు టి20ల్లో అటు బంతి, ఇటు బ్యాట్‌తో సమిష్టిగా రాణించింది. దీంతో ఆ జట్టును తొలి రెండు టి20ల్లో కేవలం 130 పరుగుల్లోపే పరిమితం చేయడంలో సఫలమైంది. శ్రీలంకపై భారత మహిళలు వరుసగా 9సార్లు విజయం సాధించారు. చివరిసారిగా 2024 జులై నుంచి భారతజట్టు లంక చేతిలో ఓడిన దాఖలాలు లేవు.



టి20ల్లో కొత్తగా అరంగేట్రం చేసిన జెమీమా రోడ్రిగ్స్ తొలి రెండు మ్యాచుల్లో గొప్పగా బ్యాటింగ్ చేసింది. మరోవైపు షెఫాలీ వర్మ కూడా రెండో టి20లో అర్ధ సెంచరీతో మెరిసి ఫామ్‌లోకి రావడం శుభ పరిణామం. అలాగే బౌలింగ్ విభాగంలో తొలి మ్యాచ్‌లో 6, రెండో మ్యాచ్‌లో ఏకంగా 9వికెట్లను కూల్చి లంకను కట్టడి చేయడంలో సఫలీకృతులయ్యారు. శ్రీచరణి, వైష్ణవి శర్మకు తోడు క్రాంతి గాడ్ లంక బ్యాటర్లను కట్టడి చేశారు.

**జట్లు(అంచనా):** భారత మహిళలు : హర్మన్‌ప్రీత్(కెప్టెన్), మంధాన, షెఫాలీ వర్మ, రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమన్‌జ్యోత్ కౌర్, అరుంధతి రెడ్డి, వైష్ణవి శర్మ, క్రాంతి గాడ్, శ్రీచరణి.

**శ్రీలంక మహిళలు :** ఆటపట్టు(కెప్టెన్), గుణరత్నే, పెరీరా, సమరవిక్రమ, నీలాక్షి డి-సిల్వ, కవిషా దిల్హారి, కౌశని సత్యంగణా(వికెట్ కీపర్), ఇనోకా రణవీర, మాథర, కావ్య కావింది, శశినీ గిమ్హా.



## నెదర్లాండ్స్‌తో డేవిస్ కప్‌కు శ్రీరామ్ బాలాజీ స్థానంలో దక్షిణేశ్వర్

**న్యూఢిల్లీ:** నెదర్లాండ్స్‌తో జరిగే డేవిస్ కప్ టై మ్యాచ్‌కు శ్రీరామ్ బాలాజీని తొలగించినట్లు ఆలిండియా టెన్నిస్ అసోసియేషన్(ఎఐటిఎ) గురువారం ప్రకటించింది. ఎఐటిఎ తొలుత బాలాజీ పేరును ప్రకటించగా.. తాజాగా ప్రకటనలో అతని పేరును తొలగిస్తున్నట్లు తెలిపింది. దీంతో పురుషుల డబుల్స్‌లో యూకీ బాంబ్రీ-రుత్విక్ బొల్లేపల్లి బరిలో దిగనున్నారు. నెదర్లాండ్స్‌తో తొలిరౌండ్ క్వాలిఫయర్స్ టై ఫిబ్రవరి 7న బెంగళూరు వేదికగా జరగనుంది. భారతజట్టుకు సారథ్యం వహిస్తున్న సుమిత్ నాగల్ సింగిల్స్ బరిలో దిగు తున్నాడు. డబుల్స్ స్పెషలిస్టులు యూకీ బాంబ్రీతోపాటు దక్షిణేశ్వర్ సురేశ్, కరణ్ సింగ్ కూడా ఉన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగానే శ్రీరామ్ బాలాజీని తొలగించినట్లు ఎఐటిఎ తాజా ప్రకటనలో పేర్కొంది. ఈ విషయమై భారత కెప్టెన్ రోహిత్ రాజపాల్ మాట్లాడుతూ.. యువ ఆటగాళ్లను ప్రోత్సహించాలనే దృష్టితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నెదర్లాండ్స్‌తో టై కోసం ఎంపిక చేసిన జట్టులో రిజర్వు ఆటగాళ్లుగా ఆర్యన్ షా, ఎడమచేతి వాటం అనిరుధ్ చంద్రశేఖర్ మరియు దిగ్విజరు సింగ్ కూడా ఉన్నారు.

## ఎన్‌సిఎ క్యాంప్‌కు శ్రేయస్



**బెంగళూరు:** గాయపడి దీర్ఘకాలంగా క్రికెట్‌కు దూరంగా ఉన్న టీమిండియా స్టార్ మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్ టెస్ట్‌కు బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అడకాడమీ(ఎన్‌సిఎ)కు చేరుకున్నాడు. గురువారం బెంగళూరుకు చేరుకొని మైదానంలోకి దిగి ఎలాంటి ఇబ్బంది లేకుండా బ్యాటింగ్ చేశాడు. ఎన్‌సిఎ నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం అతడు ఇక్కడకు చేరుకున్నాడు. ఫిట్‌నెస్ టెస్ట్‌లో పాస్ అయితేనే అతడు దేశవాళీ క్రికెట్ విజరు హజారే వన్డే టోర్నమెంట్‌లో బరిలోకి దిగుతాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో టి20 ప్రపంచకప్, దానికి ముందు న్యూజిలాండ్‌తో టి20 సిరీస్, ఏప్రిల్‌లో ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) ఉన్న క్రమంలో అతడి ఫిట్‌నెస్‌పై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. గత ఏడాది టి20 ప్రపంచకప్ సందర్భంగా శ్రేయస్ అయ్యర్ భుజానికి తీవ్రం అనంతరం శస్త్రచికిత్స చేయించుకొని మరికొంతకాలం క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు.

# క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శం

- యేసు నామంలో సన్మార్గం నడుస్తున్న క్రైస్తవులు ఆదర్శనీయం...
- క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాస్





**రాయదుర్గం - సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** క్రీస్తు బోధనలు ప్రపంచం మానవాళికి ఆదర్శనీయమని, ఏసు నామంతో సన్మార్గంలో నడుస్తున్న క్రైస్తవులు ఆధ్యాత్మిక సన్నిధిలో గడపడం గొప్ప విషయమని లేని దానికోసం ఆలోచిస్తూ... అసూయా, ఈర్ష ద్వేషాలు పెంచుకుంటూ జీవితాన్ని కష్టమయం చేసుకోవడం కంటే..! ఉన్నదాంట్లో సంతృప్తిగా జీవనాన్ని కొనసాగించడం ఎంతో ఆనందాన్నిస్తుందని" ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉద్బోధించారు. మహనీయుడు యేసయ్య పుట్టినరోజు పురస్కరించుకొని రాయదుర్గం పట్టణంలోని మేస్సయ్యా మిరాకిల్ చర్చిలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీస్తు జననం ఒక అద్భుతమని, మానవాళికి ఇచ్చిన ఒక గొప్ప సందేశమే ఆయన జీవితమన్నారు. పరులకు సేవ చేయడం అందులోనే సంతృప్తి పొందడం అన్నది క్రైస్తవుల్లో ఉన్నంతగా ఇతరులలో ఎక్కడ చూడలేమన్నారు. యే ఆసుపత్రికి వెళ్లిన ఎక్కువ మంది నర్సులు క్రైస్తవలే రోగులకు సేవలు అందిస్తూ ఉంటారన్నారు. వారికి సేవాభావం ఎక్కువ కాబట్టే ఆ సేవలోని తమ సంతోషాన్ని చూసుకుంటానన్నారు. అలాగే మానవ సేవలో అనేక రూపాల్లో క్రైస్తవులు కనిపిస్తారన్నారు.

మదర్ తెరిసా జీవనం మనందరికీ ఓ ఆదర్శమని, అలాగే నిత్యం ఎక్కడో ఒకచోట మానవ సేవలో తరిస్తున్న వారిని చూస్తూనే ఉంటామన్నారు. అనేక అంశాలతో ఇమిడివున్న క్రీస్తు బోధనలో కనీసం 20, 30 శాతం మన నిజజీవితంలో పాటించగలిగితే మన జీవితం ఎంతో సుఖవంతంగా ముందుకు సాగిపోతుందన్నారు. ఉన్న దానితో సంతృప్తి పడుతూ జీవనం సాగిస్తే అంతకంటే ఆనందం మరొకటి ఉండదన్నారు. అలాంటి అద్భుతమైన జీవన మార్గాన్ని ఏసుక్రీస్తు మనకు చూపెట్టారన్నారు. పదిమంది గురించి ఆలోచిస్తూ వారి బాగోగుల గురించి పట్టించుకొంటూ... సాగుతున్న క్రైస్తవుల జీవన మార్గంలో తాను కూడా ఈరోజు పాలుపంచుకునందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ పవిత్ర దినాన క్రైస్తవ సోదర, సోదరీమణులతో కలుసుకునే అవకాశం కల్పించిన ఫాదర్, చర్చి నిర్వహణకు ఎమ్మెల్యే కాలవ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, ఇనాయత్,చిన్ని కృష్ణ, మల్లి తదితరులు పాల్గొన్నారు.





## సీఎస్ఐ చర్చిలో

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ సీఎం

- తల్లి విజయమ్మ, భార్య భారతితో కలిసి హాజరు
- చర్చి బయట వేచి ఉన్న అభిమానులకు అభివాదం





**పులివెందుల - సూర్యవస్తవం, డిసెంబర్ 25:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని వైసీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి పులివెందులలో సందడి చేశారు. గురువారం ఉదయం స్థానిక సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. పులివెందుల పర్యటనలో భాగంగా జగన్ తన తల్లి వైఎస్ విజయమ్మ, భార్య వైఎస్ భారతి రెడ్డి మరికొందరు కుటుంబ సభ్యులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం జగన్ చర్చి వెలుపల వేచి ఉన్న అభిమానులు, స్థానికులకు అభివాదం చేస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. జగన్ పర్యటన సందర్భంగా పులివెందులకు వైసీపీ కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున తరలిరాగా చర్చి పరిసరాల్లో పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.







# ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 25 :** మండల కేంద్రమైన వేంపల్లిలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులు తుంగభద్ర కేసి కెనాల్ చైర్మన్ జోగి రెడ్డి, వేంపల్లి పరిశీలకుడు అంజిగుట్టు రఘునాథరెడ్డి లు హాజరై క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఘనంగా శాలువాలు కప్పి పూలదండలు వేసి స్వాగతం పలకగా ముందుగా కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునాథరెడ్డి క్రిస్మస్ గురించి వివరిస్తూ క్రమశిక్షణ, ప్రేమ, శాంతి, సహనం, సేవాభావం వంటి అనే ఆయన బోధనలో అందరికీ ఆదర్శం, అనుసరనీయం, మార్గదర్శకం, స్పూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాముని రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, పట్టణ అధ్యక్షుడు నామ వేమకుమార్, ముస్లిం మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వల్లి, టిడిపి నాయకుడు చంద్రశేఖర్ రెడ్డితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి





**గార్లదిన్నె -సూర్య వాస్తవం, డిసెంబర్ 25 :** గార్లదిన్నె మండలం కల్లూరు ఆర్ఎస్ కొండ కింద చర్చిలో కేక్ కట్ చేసిన బండారు శ్రావణి క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులందరికీ శు భాకాంక్షలు తెలియజేసిన బండారు శ్రావణి క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ ఈ వేడుకల్లో చర్చి ఫాదర్స్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడమైనది.ప్రేమకు ప్రపంచ శాంతికి ఏసు క్రీస్తు సందేశం సదా ఆచరణీయం ఏసు క్రీస్తు జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాస్టర్లకు 5000వేల రూపాయలు గౌరవ వేతనం ఇస్తున్నారు 60 కోట్లు రిలీజ్ చేసి అకౌంట్లో వేస్తాం క్రైస్తవ సోదరులు కోసం ఉపాధి హామీ పథకాలు పున ప్రారంభం చేశాం కూటమి ప్రభుత్వం ప్రతి మతాన్ని గౌరవిస్తుంది సంవత్సరం నరకాలములో పట్టాలు తప్పిన రైలను దారిలో పెడుతున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంనకు మండల కన్వీనర్ పాండురంగడు సామల రాజన్న సామల మధు సామల రామాంజి ఉప్పలపాటి రామకృష్ణ కె పుల్లారెడ్డి పిల్లల గంగాధర మాజీ ఎంపీటీసీ తిరుమలేష్ టిడిపి నాయకులు కార్యకర్తలు క్రైస్తవ సోదరులకు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. క్రిస్మస్ శు భాలతో పాటు నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటున్నానని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# క్రిస్టమస్ వేడుకల్లో ఉయ్యాల ప్రవీణ్

**పెళ్లకూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 25:** పెళ్లకూరు మండలం చెంబేడు గ్రామంలోని దక్షిణ ఆంధ్రప్రదేశ్ లూథ రన్ చర్చ్‌లో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకల్లో సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ శాంతి వర్ధన్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదర సోదరిమణులతో కలిసి సమస్త మానవాళి శాంతి, సౌభ్రాతృత్వం కోసం దేవునికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం క్రిస్టమస్ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు, పెళ్లకూరు మండల అధ్యక్షులు మల్లం విజయ్, తడ మండల అధ్యక్షులు తొప్పాని బాబు, పెళ్లకూరు మండల ఉపాధ్యక్షులు కుంపటి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి ఒబ్బు చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి లోకేష్‌తో పాటు జనసేన నాయకులు బాలు శెట్టి, ఉపేంద్ర, తాళ్ల రెడ్డి శ్రీనివాస్, జ్యోతిష్, బాను ప్రకాష్ పాల్గొన్నారు. అలాగే పునబాక గ్రామానికి చెందిన జనసేన నాయకులు తొండు శివశంకర్, పునబాక నిరంజన్, తాళ్ల నితిన్, నలుగూరి భానుచందర్, నలుగూరి బాలగురవయ్య, పూర్ణ, కట్ట బాలాజీ, లిఖిత్ ప్రసాద్, వీర మహిళలు రోహిణి, సల్మా, జనసైనికులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.






PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )